ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ పోరుబాట

- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలి
- విద్యకు కేంద్ర బడ్జెట్లో 10 శాతం రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలి
- ఘనంగా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర, అనంతపురం అర్బన్: చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో ఏఐఎస్ఎఫ్ విద్యారంగ, విద్యార్థి సమస్యలపై పోరాటం చేస్తుందని ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి నారాయణస్వామి పేర్కొన్నారు. సోమవారం ఏఐఎస్ ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అనంతపురం నగరంలోని గిల్డ్ ఆఫ్ సర్వీస్ స్కూల్ హాస్టల్ నందు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి నారాయణస్వామి హాజరై ప్రసంగించారు. రాంనగర్ బిసి బాయ్స్ హాస్టల్ నందు ఏఐఎస్ఎఫ్ మాజీ అనంతపురం జిల్లా అధ్యక్షులు జూనియర్ కళాశాల చైర్మన్ సి.మల్లికార్జున ప్రభుత్వ మహిళ కేఎస్ఎన్ డిగ్రీ కళాశాల నందు ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల బాయ్స్ హాస్టల్ నందు ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి జూనియర్ కళాశాల మాజీ చైర్మన్ రమణ ప్రభుత్వ ఎస్సీ బాయ్స్ హాస్టల్ నందు ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ సాంఘిక సాంక్షమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ముందు ఉండాలని తెలిపారు. విద్యకు కేంద్ర బడ్జెట్లో 10% రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ చార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని, పాతబడిన ప్రభుత్వ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు.. పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలన్నారు. ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలన్నారు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న బోధన బోధనేతర పోస్టులు భర్తీ చేయాలని తెలిపారు. విద్యార్థి లోకానికి విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపైన సమరశీల పోరాటాలకు విద్యార్థుల్లోకం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రమణయ్య కుల్లాయి స్వామి జిల్లా కోశాధికారి హనుమంతు రాష్ట్ర సమితి సభ్యురాలు సాయి స్వరూప జిల్లా నాయకులు రాధా జ్యోతి నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంజునాథ్ ఉమా మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నగర నాయకులు ఆనంద్ హరికృష్ణ నాని సమీర్ తారక్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర , కళ్యాణదుర్గం: ఏఐఎస్ ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నవీన్ అధ్యక్షతన స్థానిక ఎస్టీ గురుకుల పాఠశాలలో 89వ వ్యవస్థాపక దినోత్సవ జెండాను ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు గోపాల్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ ఉద్యమాలలో ఉద్భవించిన సమరశీల ఉద్యమాల సారధి, సూర్యుడు హస్తమించని బ్రిటీషు పాలకుల నుండి మన దేశాన్ని విముక్తి చేయడానికి బ్రిటీషు పాలకులను తరిమికొట్టి స్వాతంత్రోద్యమంలో దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసి ఉద్యమాన్ని నిర్మించిన ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నవీన్, ఏఐఎస్ఎఫ్ గర్ల్స్ కన్వీనర్ స్రవంతి, పట్టణ కార్యదర్శి హర్షవర్ధన్ సహాయ కార్యదర్శి అజయ్ శ్రీహరి కార్యవర్గ సభ్యులు పవన్ హరీష్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

గుంతకల్‌లో వార్షికోత్సవ సంబరాలు..

విశాలాంధ్ర గుత్తి (గుంతకల్) : పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 89వ వార్షికోత్సవ సంబరాలు విద్యార్థిని విద్యార్థులతో అట్టహాసంగా పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు నాగశేషులు తలారి సురేష్ రాము రాయల్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యురాలు సాయి స్వరూప జిల్లా నాయకురాలు రాధా జ్యోతి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల సమస్యలను వసతి గృహాలను మౌలిక సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ గుంతకల్ నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్ వెంకట్ నాయక్ నాయకులు అఖిల్ శివమణి రోహిత్ శిక్షావలి రాజేష్ పవన్ రఫీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

ఉరవకొండలో..

విశాలాంధ్ర, ఉరవకొండ .. అఖిలభారత విద్యార్థి సమాఖ్య 89వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఉరవకొండలోని ప్రభుత్వ హై స్కూల్ ఆవరణలో జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు చందు మాట్లాడుతూ ఉద్యమాలలో ఉద్భవించి, పోరాటాలలో రాటుదేలి సామ్యవాద సమాజ స్థాపన కోసం అవిరళ త్యాగాలతో ఉద్యమాన్ని నిర్మిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ అని తెలిపారు. మార్క్సిజం లెనినిజం తన ఊపిరిగా, శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా, సెక్యులరిజాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం తన కర్తవ్యమని సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమై కొనసాగుతుందన్నారు. కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ ఉరవకొండ మండల అధ్యక్షుడు హరూన్ రషీద్ నాయకులు కర్ణాకర్ సురేష్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర, రాయదుర్గం టౌన్.. ఏపీ మోడల్ పాఠశాలలో జిల్లా సహాయ కార్యదర్శి అంజి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు గోవర్ధన్, జిల్లా సహాయ కార్యదర్శి కొత్రేస్ మాట్లాడుతూ బ్రిటీషు పాలకులను తరిమికొట్టి స్వాతంత్రోద్యమం లో దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసి ఉద్యమాన్ని నిర్మించిన ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్)అని తెలిపారు.

విశాలాంధ్ర,తాడపత్రి: పెద్దవడుగూరు మండలంలో ఎస్సీ బాయ్స్ హాస్టల్ నందు సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ తొలిరోజుల్లో బ్రిటిష్ సామ్రాజ్య వాదులను ఈ దేశం నుంచి తరిమికొట్టే ఉద్దేశంతో, యువతీ, యువకుల్లో దేశభక్తి మెండుగా నింపిందన్నారు. పేద విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం, స్కాలర్‌షిప్‌ల మంజూరు, కాస్మోటిక్ చార్జీల పెంపు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై నిరంతరం పోరాటాలు సాగిస్తోం దన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్టల్ కమిటీ సభ్యులు రామ్ చరణ్, నవీన్, లోకేష్, పవన్ పాల్గొన్నారు.

ప్రాణాలు త్యాగం చేసిన ఏఐఎస్ఎఫ్

కళ్యాణదుర్గం,అర్బన్ : ఏఐఎస్ఎఫ్ 89 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు గోపాల్ ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నవీన్ అధ్యక్షతన కళ్యాణదుర్గం పట్టణంలో ఎస్టి గురుకుల పాఠశాల లో ఏఐఎస్ ఎఫ్ 89వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఏఐఎస్ఎఫ్ జెండాను ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు గోపాల్ దేశాన్ని ప్రగతి పథంవైపు నడిపించడానికి, హాస్టల్స్, స్కూల్స్, కళాశాలల్లో విద్యార్థులు పడుతున్న సమస్యల పరిష్కారం కోసం, అమ్మాయిలపై జరుగుతున్న ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ ,అఘాయిత్యాలకు వ్యతిరేకంగా అమ్మాయిలకు అండగా పోరాట మార్గాన్ని ఎంచుకుందని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్య క్షుడు నవీన్, ఏఐఎస్ఎఫ్ గర్ల్స్ కన్వీనర్ స్రవంతి, పట్టణ కార్యదర్శి హర్షవర్ధన్ సహాయ కార్యదర్శి అజయ్ శ్రీహరి కార్యవర్గ సభ్యులు పవన్ హరీష్ పాల్గొన్నారు..

రాప్తాడులో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

పట్టణంలో సోమవారం ఏఐఎస్ఎఫ్ 89వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నాయకులు ఘనంగా నిర్వహించారు. రాప్తాడు బీసీ హాస్టల్ నందు ముఖ్య అతిథులుగా పాల్గొని జండా విష్కరణ చేస్తున్న ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి నరేష్‌తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు..

ఎస్కే యూనివర్సిటీలో ..

ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలో మాజీ యూనివర్సిటీ నాయకులు అంకన్న ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

అనంతపూర్ నగరంలో జెండా ఎగురవేస్తున్న నాయకులు

టీబీ డ్యాం 19వ గేట్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర, రాయదుర్గం: తుంగభద్ర డ్యాం 19వ గేట్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని రాయదుర్గం తాలూకా సీపీఐ కార్యదర్శి నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్యాంలో 19వ గేటు కొట్టుకుపోవడం చాలా బాధాకరమని, అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ విధంగా గేటు కొట్టుకుపోయిందన్నారు. ఈ సంఘటన వల్ల డ్యామ్‌లో 60 శాతం నీరు ఖాళీ అయ్యే పరిస్థితి ఉందని, నీరు వృధా కాకుండా తొందరగా చర్యలు చేపట్టాలన్నారు. హెచ్ఎల్సీ క్రింద పంటలు పెట్టుకునే ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. తుంగభద్ర నుంచి సుమారు 75 వేల క్యూసెక్కుల నీరు వృధాగా పోతుందని మేధావులు చెబుతున్నారు. దీని సామర్థ్యం 105 టిఎంసిలు ఇదేవిధంగా వెళితే రోజుకు 9 టీఎంసీలు నీరు వృధా అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కర్ణాటక. ఆంధ్ర రాష్ట్రాలకు తాగునీరు సాగునీరు అందించే ఈ తుంగభద్ర డ్యాంలో ఈ విధంగా సంఘటన చోటు చేసుకోవడం బాధాకరం మిగతా 32.గేట్లు కూడా పరిశీలన చేయాల్సిన అవసరం ఉన్నారు. కర్ణాటకలో గాని, ఆంధ్రలో గాని, ప్రాజెక్టుల మరమ్మతులకు ప్రభుత్వాలు నిధులు కేటాయించి ముందస్తుగా వాటి భద్రత పై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు తిప్పేస్వామి, కొత్రెష్, నర్సింహులు, నాగరాజు, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులు సమస్యలు పరిష్కరించాలి

లేకుంటే విజయవాడలో ధర్నా నిర్వహిస్తాం

అనంతపురం బ్యూరో, విశాలాంధ్ర : పాడి రైతుల సమస్య పరిష్కరించకపోతే విజయవాడలో విజయ డైరీ ముందు ధర్నా నిర్వహిస్తామని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున ప్రభుత్వాన్ని హెచ్చరించారు సోమవారం ఆయన పాడి రైతుల సమస్యల పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ గత ప్రభుత్వం విజయ డైరీ లబ్ధిదారులను అమూల్ సంస్థకు మళ్లించినప్పుడే సిపిఐ ఏపీ రైతు సంఘం హెచ్చరించిందన్నారు. ఇతర రాష్ట్రాల వ్యక్తులు వచ్చి ఇక్కడ వ్యాపారం చేస్తే భవిష్యత్తులో పాడి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని ధర్నాలు చేసి ప్రభుత్వానికి తెలిపిన పెడచెవిన పెట్టిందన్నారు. నాడు చెప్పినట్టుగానే నేడు అమూల్ సంస్థ హఠాత్తుగా అనంతపురం జిల్లాలో నేటి నుంచి అమూల్ పాలసేకరణ నిలిపివేస్తున్నారని దీంతో ఎక్కువ సంఖ్యలో ఉన్నా మహిళా పాడి రైతులు నిరాశ్రయులు అవుతారన్నారు. వ్యవసాయానికి అనుగుణంగా భూములున్నప్పటికీ పూర్తిగా వర్షాధార ప్రాంతం కావడంతో అత్యధికులు పశువుల పోషణ ద్వారా జీవిస్తున్నారని తెలిపారు . ఏపీ డైరీ వారు అమూల్ తో ఒప్పందం చేసుకొని జిల్లా వ్యాప్తంగా 200 మహిళా సహకార సంఘాలు ఏర్పాటు చేసి 16 వేల లీటర్ల పాల సేకరణ చేస్తున్నారని అందుకోసం ప్రభుత్వం సుమారు 100 వంద కోట్లు ఖర్చు చేసిందన్నారుల. అమూల్ సంస్థ పాడి కొనుగోలుకు రుణాల సైతం ఇప్పించిందని ఇతర డైరీలో ఈ సౌకర్యం లేదని అమూల్ కేంద్రాలు మూతపడితే పాడి రైతుల బతుకులు అగమ్యగోచరంగా మారుతాయి అన్నారు. (విజయ) ద్వారా పాల సేకరణ ప్రారంభించి పాలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో పాలసేకరణ సభ్యులు నెలపాల నాగరాజు, రాజు , పాలమూరు మాధవి,శివలింగ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పథకంతో వ్యవసాయ రంగాన్ని అనుసంధానం చేయాలి

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం: ఉపాధి హామీ పథకంతో వ్యవసాయ రంగాన్ని అనుసంధానం చేయడంతో పాటు కూలి రేట్లు పెంచి దీర్ఘకాలంగా కూలీలకు బకాయి పడ్డ వందల కోట్ల రూపాయలను తక్షణమే చెల్లించాలని సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో పామిడి ఎంపిడిఓ కార్యాలయ ముందు ధర్నా చేపట్టారు. ధర్నా నుద్దేశించి సిపిఐ గుంతకల్లు నియోజకవర్గ ఇంచార్జి వీరభద్రయ్యస్వామి మాట్లాడుతూ అనంతపురం జిల్లా నిత్యము కరవుకు గురౌతున్న కారణంగానే కరవు పనులు ప్రభుత్వం పెట్టినప్పటికీ పని చేసిన వాటికి కాళ్లు చెల్లించకపోవడం సిగ్గు చేటన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు ఉచితంగా అందజేయాలని వీరభంద్రస్వామి కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ రహీం, మండల కార్యదర్శి నాగరాజు, సిపిఎం జిల్లా నాయకులు అనిమిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర, గుత్తి : రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎడిట్ నియంత్రణ, నివారణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం గుత్తి పట్టణంలో ఈనెల 12న నుంచి అక్టోబర్ 12 వరకు మీకు తెలుసా హెచ్ఐవి ఎయిడ్స్ సంబంధించిన ఐఇసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుత్తి ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ అధికారి ఎల్లా రాముడు ప్రారంభించారు. గుత్తి ప్రభుత్వ మెడికల్ అధికారి ఎల్లా రాముడు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం యువతకు ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించడానికి రెండు నెలల వ్యవధిలోనే నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని హ్యాండ్స్ గుత్తి ప్రాజెక్టు మేనేజర్, ఎమ్ఎండి సందీప్‌కుమార్ ఏఎన్ఎం కవిత పాల్గొన్నారు.

రైతులకు పెట్టుబడి సాయం రూ.20 వేలు తక్షణమే అందించాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నప్ప యాదవ్

విశాలాంధ్ర , శింగనమల : ఏపిరైతు సంఘం ఆధ్వర్యంలో శింగనమల మండల తహశీల్దార్‌కు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు, అనంతరం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ శింగనమల మండలంతో పాటు జిల్లావ్యాప్తంగా రైతులు వర్షం కోసం ఎదురు చూస్తున్నారని, సకాలంలో వర్షం రాకపోవడంతో ప్రత్యామ్నాయ పంటల కోసం ఎదురు చూస్తున్నారని, జిల్లా వ్యాప్తంగా చిరుధాన్యాలైన పెసర, అలసంద, ఉలవ ,సజ్జ ,జొన్న, కొర్ర పంటలను సాగు చేయాలంటే ప్రభుత్వం తక్షణమే రైతులకు సాగుకు సరిపడు విత్తనాలను ఉచితంగా అందించాలని, ఎరువులు పురుగుమందులు 90 శాతం సబ్సిడీతో అందించాలని, ఖరీఫ్ లో పంటలు సాగు చేయడం చాలా కష్టమని ప్రతి సంవత్సరం పంటలు సాగు చేసి నష్టపోవడం జరుగుతున్నదని . అందుకోసం తక్షణమే ఈ ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు తక్షణమే అందించాలని కోరారు. జియాల జిస్టలను పంపించి రైతుల పొలాల్లో ఉచితంగా బోరు వేసే సౌకర్యం కల్పించాలని, కరెంటుకోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ రైతులకు అందించాలని డిమాండ్ చేశారు, తెలంగాణ తరహాలో 2 లక్షల రుణ మాఫీని ప్రభుత్వం అమలు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పనులకు అనుసంధానం చేయాలని, తరిమెల బైపాస్ కెనాల్‌ను పూర్తి చేసి చివరి ఆకట్టు వరకు నీటిని వదలాలని, శింగనమల చెరువు నుండి సలకం చెరువు చెరువు వరకు ఉన్న ఫీడర్ ఛానల్‌ను పునరుద్ధరించాలని సాగునీటి ప్రాజెక్టులు కింద కాలువలను క్లీనింగ్ చేసి చివరి అయకట్టు వరకు నీటిని వదలాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతుసంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధుయాదవ్, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేతమధు, రైతు సంఘం మండలకార్యదర్శి బయన్న, రైతు సంఘం నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, మునిస్వామి, రామ సుబ్బారెడ్డి, చెన్నప్ప, కోనప్ప, జయరాం నాయక్, రామాంజినేయులు, నాగరాజు, అచారి, దుబ్బన్న, దైవయత్నం తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోండి

విశాలాంధ్ర, శింగనమల : రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఏపి రైతు సంఘం ఏపీ కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో పుట్లూరు తహశీల్దార్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి.టి.రామాంజి, ఏపీ రైతు సంఘం మండల నాయకులు సత్తార్ గోపాల్, టి.బాలగుర్రయ్య మాట్లాడుతూ పుట్లూరు మండలంలో రైతులు సకాలంలో వర్షాలు కురవక ఎదురు చూస్తున్నారని, సాగుకు సరిపడు విత్తనాలను ఉచితంగా అందించాలని, ఎరువులు పురుగుమందులు 90 శాతం సబ్సిడీతో రైతులకు అందించాలని డిమాండ్ చేశారు, న్నదాత సుఖీభవ కింద రూ.20 వేల పెట్టుబడి రాయితీని రైతులకు తక్షణమే అందించాలని సుబ్బరాయ సాగరు డ్యామ్ లోకి పుట్లూరు చెరువు కోమటికుంట్ల చెరువు గరుగు చింతలపల్లి, బొప్పేపల్లి చెరువులకు నీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు బి చిన్నికృష్ణుడు, రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాలకృష్ణ, రైతు సంఘం మండల నాయకులు ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌తో ఆర్థిక శాఖ మంత్రి భేటీ

విశాలాంధ్ర, ఉరవకొండ : న్యూఢిల్లీలో సోమవారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ భేటి అయ్యారు. పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఇతరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి కలిసిన వనగొంది విజయలక్ష్మి

విశాలాంధ్ర ,గుత్తి (గుంతకల్): పట్టణానికి చెందిన బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు, కేంద్ర ప్రభుత్వ ఆహార వినియోగదారుల సభ్యురాలు సోమవారం కర్ణాటక రాష్ట్రంలో హుబ్లీ నగరంలో భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వ ఆహార, ప్రజా పంపిణీ, వినియోదారుల సంబంధాల, పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషికు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ఆహార సంస్థ సమస్యలను గోదాముల గురించి, ప్రభుత్వ చౌక దుకాణంలో ఉండే సమస్యలను సమగ్ర సమాచారాన్ని సేకరించి మంత్రికి వివరించారు, ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో జరుగుతున్న అవకతవకల గురించి, ప్రభుత్వ వసతి గృహంలో భోజన వ్యవస్థ గురించి చర్చించారు.

భూసేకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

విశాలాంధ్ర, అనంతపురం : వివిధ జాతీయ రహదారులు, పవర్ గ్రిడ్, ఇతర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ జాతీయ రహదారులు, పవర్ గ్రిడ్, రైల్వే, ఇతర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్.హెచ్-544డి, ఎన్.హెచ్ - 67, ఎన్.హెచ్ -42, ఎన్.హెచ్ -150, పవర్ గ్రిడ్, ట్రాన్స్ కో 132 కెవి లైన్, సోలార్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్, రైల్వేకి సంబంధించి గుంతకల్లు - గుంటూరు లైన్ ఎలక్ట్రిఫికేషన్ డబ్లింగ్ పనులు, ఎపిఐఐసి, ఇండస్ట్రీయల్ పార్క్, ఇతర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను సకాలంలో చేపట్టాలన్నారు. ప్రాధాన్యత ప్రకారం భూసేకరణ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందులో ఎలాంటి ఇబ్బందులు, అలసత్వం

లేకుండా భూసేకరణ చేపట్టాలని ఆదేశించారు. కోర్టు కేసులు ఉంటే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాజెక్టులకు భూసేకరణకు సంబంధించి సమయం పడుతోందని, త్వరితగతిన భూసేకరణ పూర్తి చేసేందుకు మండల స్థాయిలో దృష్టి సారించాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఆర్డీఓలు వసంతబాబు, రాణి సుస్మిత, నేషనల్ హైవే డిఈ రామచంద్రారెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, తహసీల్దార్లు బాలాజీ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్

-ఎమ్మెల్యే పరిటాల సునీత

విశాలాంధ్ర,రాప్తాడు: ఎమ్మెల్యే పరిటాల సునీత కొత్త ట్రెండ్ కు శ్రీకారం చుట్టారు. నాల్గవసారి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కార వేదిగకు ఒక్కోరోజు ఒక్కో మండలాన్ని ఎంచుకున్నారు. సమస్యలు చెప్పుకునేందుకు వివిధ గ్రామాల నుంచి ప్రజలు వెంకటాపురం అనంతపురం తరలివస్తున్నారు. ఇది ప్రజలకు ఒకింత భారంగా మారడంతో ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకోవాలని ఎమ్మెల్యే భావించి సోమవారం తొలిరోజు చెన్నేకొత్తపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. సమస్యలతో వచ్చిన వారితో నేరుగా సునీత మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో తమ భూములను వైసీపీ నాయకులు దౌర్జన్యంతో ఆక్రమించారని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నో ఏళ్ల నుంచి తాము సాగులో ఉన్నప్పటికీ.. ఆన్ లైన్‌లో నుంచి తొలగించి వైసీపీ నాయకులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని,తమకు దక్కేలా చూడాలని విన్నవించారు. పింఛన్లు పొందేందుకు

అర్హత ఉన్నప్పటికీ తమకు ఇవ్వడంలేదని కొందరు.. గతంలో వచ్చే పింఛన్లను తొలగించారని మరికొందరు ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్లుగా రేషన్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నామని, తాగునీటి సమస్య తీర్చాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని కోరారు. చెన్నేకొత్తపల్లి లో పశువుల సంత ఏర్పాటు చేయాలని వినతి పత్రాలు సమర్పించారు. కొన్ని సమస్య లను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలిచ్చారు. బడ్జెట్‌కు సంబంధించిన అంశాలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పనులు చేపడుతామని అన్నారు. మంగళవారం రోజు కనగానపల్లిలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నామన్నారు.

బొమ్మేపర్తి గ్రామానికి చెందిన మొండి నడిపన్న కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. నడిపన్న మరణవార్త తెలిసిన వెంటనే సోమవారం ఉదయం టీడీపీ మండల ఇంచార్జి ధర్మవరపు మురళీతో కలిసి అయన ఇంటికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

- దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసి ఉద్యమం నడిపిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్
- ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షుడు యం.వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శేషం మహేంద్ర అధ్యక్షతన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ జిల్లా 89వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారున ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు వేమయ్య యాదవ్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఉద్యమాలలో ఉద్భవించిన సమరశీల ఉద్యమాల సారధి, బ్రిటీషు పాలకుల నుండి మన దేశాన్ని విముక్తి చేయడానికి బ్రిటీషు పాలకులను తరిమికొట్టి స్వాతంత్రోద్యమంలో దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసి ఉద్యమాన్ని నిర్మించిన ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ అన్నారు.స్వాతంత్రం మా జన్మహక్కు"అని భారతజాతి ఎలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఉరికొయ్యలను ముద్దాడి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ స్ఫూర్తిగా ఆవిర్భవించిందని నాటినుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి, హాస్టల్స్ ,స్కూల్స్ , కళాశాలల్లో విద్యార్థులు పడుతున్న సమస్యల పరిష్కారం కోసం, అమ్మాయిలపై జరుగుతున్న ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ , అఘాయిత్యాలకు వ్యతిరేకంగా అమ్మాయిలకు అండగా పోరాట మార్గాన్ని ఎంచుకుందని విద్యార్థులకు తెలిపారు. సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 88 సంవత్సరాలు పూర్తిచేసుకుని 89వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి మిత్రులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో విద్యను వ్యాపారంగా మారుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన ఏఐఎస్ఎఫ్ సంఘ నాయకులేనని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శేషం మహేంద్ర మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను ప్రైవేటీకరణ కార్పొరేట్ కషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తూ దేశానికి స్ఫూర్తిగా నిలిచిన పూలే, భగత్ సింగ్,అంబేద్కర్,నారాయణ వారి జీవిత చరిత్రలను డార్విన్ సిద్ధాంతాలను పాఠ్యాంశాల నుండి తొలగించి బ్రిటిష్ వారికి తొత్తుగా వ్యవహరించిన సవర్కర్ జీవిత చరిత్రను చేర్చి దేశ చరిత్రను వక్రీకరిస్తూ బాల్యం నుంచే విద్యార్థుల మెదడులోకి మతతత్వ భావజాలాన్ని నింపుతున్నారని అటువంటి నూతన జాతీయ విద్యా విధానం పట్ల విద్యార్థులందరూ ఏకతాటిపై కలసి పోరాటాలు చేయవలసిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమం లో నియోజకవర్గ నాయకులు అశోక్,గణేష్, సాయి, రాజేష్, మూర్తి,వెంకటేష్, విజయేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తలుపుల: మండల కేంద్రంలో మెయిన్ బజార్ నందు ఏఐఎస్ఎఫ్ నాయకులు ఘనంగా ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. మాజీ ఏ ఐ ఎస్ ఎఫ్ మండల కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యార్థులు సమస్యల కోసం పోరాడుతూ హక్కులకై విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం ఏఐ ఎస్ఎఫ్ నాయకులు పోరాటాలు చేస్తూనే ఉంటారని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులకు సమస్యలు తెలుసుకున్న వెంటనే పరిష్కారమయ్యే విధంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎప్పుడు ముందడుగు వేస్తారని తెలిపారు. అదేవిధంగా ఆగస్టు 12వ దాదాపు 1936 లో ఈ జెండా వచ్చినది 89 సంవత్సరం ఘనంగా జరిగినది, తేదీన వచ్చిన ఈ జెండా కోసం ఆరోజు విద్యార్థులకు ఒక హక్కు కావాలని తెచ్చిన ఏఐఎస్ఎఫ్ జెండా పోరాడడం జరిగిందని తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి మహేంద్ర , హరినాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువు బీసీ హాస్టల్‌లో ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను జెండా ఎగురవేసి ఏఐఎస్ఎఫ్ నాయకులు గౌతమ్ నిర్వహించారు. ఈ యూనియన్‌కు భారత దేశంలో ఎంతో చరిత్ర ఉన్నదన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నామన్నారు. బడ్జెట్లో విద్యకు అధిక నిధులు కేటాయించి వాటిని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు హరి ప్రసాద్, రవి, మదన్, సోహెబ్, హాస్టల్ వార్డెన్ రాజాసింగ్, మరియు హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రిటీష్ సామ్రాజ్యవాదులను తిప్పికొట్టిన ఘనత..

విశాలాంధ్ర-గోరంట్ల: 89వ ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా గోరంట్ల బీసీ హాస్టల్‌లో జెండా వందనం చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ రెడ్డి మాట్లాడుతూ తొలిరోజుల్లో బ్రిటిష్ సామ్రాజ్య వాదులను ఈ దేశం నుంచి తరిమికొట్టే ఉద్దేశంతో ఏఐఎస్ఎఫ్ యువతీ, యువకుల్లో దేశభక్తి మెండుగా నింపిందన్నారు. పేద విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం, స్కాలర్‌షిప్‌ల మంజూరు, కాస్మోటిక్ చార్జీల పెంపు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై నిరంతరం పోరాటాలు సాగిస్తోందన్నారు. "చదువుతూ పోరాడు.. పోరాడి సాధించు.." నినాదాలతో విద్యార్థులకు మరింత చేరువ అవుతుందన్నారు, రాష్ట్ర, కేంద్ర బడ్జెట్లలో విద్యకు ఎక్కువ నిధులు కేటాయించి, విద్య సామాన్యులకు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాలకు పలుమార్లు కనువిప్పు కల్గించిందని విద్యార్థులకి వివరించి 89వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ గోరంట్ల మండల కార్యదర్శి గణేష్ నాయకులు రాజు , ప్రవీణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై సబ్ కలెక్టర్‌కి వినతి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ డివిజన్ వ్యాప్తంగా విద్యార్థుల సమస్యలు పరి ష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి హర్ష కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ బీసీ వసతి గృహాలలో పెండింగ్‌లో ఉన్న మేస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని, పెనుకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశా లకు దారి సరిలేకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి రావడానికి వెళ్లడానికి దారి మార్గం ఏర్పాటు చేయాలని సోమవారం సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం తరపున వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే రాబోవు రోజుల్లో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులను కలుపుకొని పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి హర్ష కుమార్, ఎస్ఎఫ్ఐ పెనుకొండ నాయకులు యువ సాయి తేజ, బాలాజీ, వంశీ ,విద్యాసాగర్ పాల్గొన్నారు.

పాఠశాలకు క్రీడా సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు క్రీడలను ఆడే విద్యార్థులకు ఆత్మీయ ట్రస్ట్ ధర్మవరం వారి ఆధ్వర్యంలో మంగళవారం బాల్ బాడ్మింటన్, క్రీడా సామగ్రి, బ్యాట్లు, బాల్స్, గెట్రోల్ కిట్టును అందజేశారు. హెడ్మాస్టర్ శైలజా మాట్లాడుతూ ధర్మాంబా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు 30 సంవత్సరాల నుండి క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ఆత్మీయ ట్రస్టు ప్రతినిధి రామిరెడ్డి ఎస్. జయ చంద్రారెడ్డి, ఎస్. సూర్యప్రకాశ్ రెడ్డి విద్యార్థులకు క్రీడా సామాగ్రి ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో విద్యార్థులు ఎదిగే విధంగా ఫిజికల్ డైరెక్టర్ నాగేంద్ర కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో హిందీ పండిట్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు, ఆత్మీయ ట్రస్ట్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో శక్తి మైత్రి మహిళా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ యువజన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హెచ్ఐవి అండ్ ఎయిడ్స్ పై అవగాహన "మీకు తెలుసా" అనే ప్రచార కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా ఇంచార్జి మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ హరి శ్రీనివాసులు, ఐసీటీసీ వైద్యాధికారి డాక్టర్ నజీర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ర్యాలీని నిర్వహించారు. ప్రజలకు హెచ్ఐవి సుఖ వ్యాధులు గురించి పరిజ్ఞానము అవగాహన పెంపొందించడానికి, సురక్షిత పద్ధతులు పాటించడానికి, హెచ్ఐవి ఉన్న వారి పట్ల వివక్షత తగ్గించేందుకే ఈ అవగాహన సదస్సు నిర్వహించామన్నారు. కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వనిత వాణి వనిత వాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కుళాయి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఎయిడ్స్ మహమ్మారి నుంచి తమ జీవితాలను కాపాడుకోవాలని, పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలను కూడా అవగాహన కల్పించి చైతన్యం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి మైత్రి మహిళా సంఘం ప్రాజెక్టు డైరెక్టర్ రాధమ్మ, ప్రాజెక్టు మేనేజర్ నవీన్ కుమార్ రాయల్, డాక్టర్ శైలజ ఐసిటిసి కౌన్సిలర్లు అరవింద్ కుమార్ ,ల్యాబ్ టెక్నీషియన్ భార్గవి, పిపి యూనిట్ లక్ష్మీనారాయణ, టీబీ అండ్ ఎస్ టి ఎస్ లు కిష్టప్ప, ఏఎన్ఎంలు, అవుట్ రిచ్ వర్కర్స్, ఆశా కార్యకర్తలు, పీర్ ఎడ్యుకేటర్స్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన గ్రంథాలయ శాఖలో జాతీయ గ్రంథాలయ దినోత్సవ వేడుకలు గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి, పాఠకుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. డాక్టర్ విష్ ఆర్.రంగనాథన్ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ గ్రంథాలయ జాతీయ వారోత్సవాలకు డాక్టర్ రంగనాథ్ చేసిన సేవలను కొనియాడారు. ప్రతిరోజు గ్రంథాలయంలో రావడం, చదువుకు సంబంధించిన, వివిధ ఉద్యోగ పోటీలకు సంబంధించిన పుస్తకాలను చదవడం వల్ల భవిష్యత్తులో మంచి ఉద్యోగంలో స్థిరపడే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది సత్యనారాయణ, శివమ్మ, రమణ, గంగాధర్, అధిక సంఖ్యలో పాఠకులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ఆదుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: చేనేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ చేతన్కు, హ్యాండ్లూమ్ అధికారి రమేష్ కు వినతి పత్రాన్ని చేనేత కార్మికులు, నాయకులు, ధర్మాంబా వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అందజేశారు. రాంనగర్ నుంచి కొత్తపేట ఆంజనేయ స్వామి గుడి వరకు పవర్ లూమ్స్ వద్దు, హ్యాండ్లూమ్ మగ్గాలే ముద్దు అన్న నినాదంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ నేడు ధర్మవరంలో చేనేత పరిశ్రమను నమ్ముకున్న చేనేత కార్మికుల పరిస్థితి దుర్భిక్షంలో ఉందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నేసిన చీరకు గిట్టుబాటు ధర లేకపోవడం, ముడి సరుకులు ధరలు పెరిగిపోవడం, కుటుంబాన్ని పోషించుకోలేక ఇప్పటికే పదుల సంఖ్యలో చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని బాధ వ్యక్తం చేశారు. చేనేతలకు గిట్టుబాటు ధర కల్పించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించకపోతే, చేనేత పరిశ్రమలు నమ్ముకున్న చేనేత కార్మికులు కనుమరుగయ్యే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా ధర్మవరంలో ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసును ఏర్పాటు చేయాలని, జీవో రిజిస్ట్రేషన్ ప్రకారం వారసత్వ వృత్తి, చేనేత రక్షణ కోసం, చేనేత రిజర్వేషన్ చట్టం ప్రకారం చేనేత రంగాన్ని అన్ని విధాలుగా పునరుద్ధించి, పవర్లూమ్స్ను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చింత శ్రీనివాసులు, మిట్టా చంద్రశేఖర్, చట్ట గంగాధర్, నరసింహ, నాగరాజు, బాలకృష్ణ, మాధవ, గోపాల్, రామాంజి, అంజి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎస్ఎల్వి మార్కెట్ పాత బస్టాండ్ వద్ద గల శ్రీ అమృత సాయి హాస్పిటల్ లో ఉచిత గుండె వైద్య శిబిరమునకు విశేష స్పందన లభించిందని హాస్పిటల్ ఎండి రాఘవేంద్ర కుమార్ తెలిపారు. శిబిరానికి 90 మంది రోగులు పాల్గొన్నారు. అనంతపురం మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించా మన్నారు. ఈ హాస్పిటల్‌లో ఎన్టీఆర్ వైద్య సేవ సదుపాయం కూడా ఉందన్నారు. గుండె దడ, నొప్పి, చాతినొప్పి, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంట కలగడం, చాతి బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపు రావడం, చెమటలు పట్టడం లాంటి సమస్యలకు 6 మంది డాక్టర్లచే వైద్య చికిత్సలు, వైద్య సలహాలు కూడా అందించడం జరిగిందని తెలిపారు. అమృతసాయి హాస్పిటల్స్ సిబ్బంది జయలక్ష్మి, సోనీ పాల్గొన్నారు.

మాకు జీతాలు చెల్లించండి సారూ..

క్లాప్ ఆటో డ్రైవర్లు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయానికి కాంట్రాక్ట్ బేసిక్‌లో 14 మంది క్లాప్ ఆటోలో డ్రైవర్లుగా కొనసాగిస్తున్నారు. ఏడు నెలలుగా జీతాలు రావడం లేదని, మా కుటుంబ పరిస్థితి యొక్క జీవనాధారం అతి కష్టంగా తయారయిందని బాధ వ్యక్తం చేశారు. అప్పులు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నామని, అప్పుల వాళ్లు ఒత్తిడి కూడా ఎక్కువ అయిందని వాపోయారు. అధికారులకు సంబంధిత కాంట్రాక్ట్ లకు తెలిపిన కూడా ప్రయోజనం లేదని బాధను వ్యక్తం చేశారు. జీతాలతో ఆధారపడి బ్రతికే మాలాంటి వారి పరిస్థితి, అధికారులు మంత్రులు, ఎమ్మెల్యేలు గమనించి మాకు న్యాయం చేయాలని వారు కోరారు. ఇప్పటికైనా మా ఏడు నెలల జీతాలు చెల్లించేలా అధికారులు చర్యలు చేపట్టాలని తెలుపుతున్నారు.

ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి ..

- సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య డిమాండ్

విశాలాంధ్ర-కదిరి: మున్సిపాలిటీ పరిధిలో ఇల్లు లేని నిరు పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చెయ్యాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆర్డీఓ సన్నీ వంశీకృష్ణ కు వినతి పత్రాన్ని అందించారు. సోమవారం సిపిఐ ఎఐటియుసి నాయకులు, నిరుపేదలు కలిసి వికలాంగుల కాలనీ వెనుక వైపున సర్వేనెంబర్ 83 -1లో కొంతకాలంగా నిరుపేదలు గుడిసెలు వేసుకొని అక్కడే ఉంటూ వంటావార్పు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. రెవెన్యూ అధికారులు నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎస్.కె లియాకత్ అలీ ఏఐటీయూసీ నాయకులు ఎం మధు నాయక్, మహిళా సంఘ నాయకులు కళావతి పాల్గొన్నారు.

అమూల్ పాల సేకరణను నిలిపిస్తే ఆత్మహత్యలే శరణ్యం

విశాలాంధ్ర-పుట్టపర్తి: అమూల్ పాల సేకరణను నిలిపిస్తే ఆత్మహత్యలే శరణమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సత్య సాయి జిల్లా అధ్యక్షులు అడపాల వేమ నారాయణ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు పాల సేకరణ రైతులు పాలను కిందికి పోసి నిరసన తెలిపి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వేమ నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన అమూల్ కంపెనీ రైతుల నుండి పాలను సేకరిస్తూ జిల్లాలో గణనీయమైన పాల దిగుబడిని సాధించేలా రైతులను ప్రోత్సహించింది అన్నారు. ప్రభుత్వం మారడంతో ఉన్నపలంగా అమూల్ కంపెనీ పాల సేకరణను ఆపివేసిందని, ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి పాడి రైతులను ఆదుకోవాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ చేతన్కు వినతిపత్రం అందజేసి తమ గోడు వెల్లబోసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు కాశీ విశ్వేశ్వరరావు ,సహకార సంఘ సభ్యులు అమరావతి ,మహేష్ ,మంజు పాడి రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రజలు సహకరించాలి,...

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే బాలయ్య సతీమణి వసుంధర దేవి పేర్కొన్నారు. మండల పరిధిలోని చాగలేరు పంచాయతీ గ్రామంలో సోమవారం ఆమె పర్యటించి రూ. 10 లక్షలు వ్యయంతో నిర్మాణం చేపట్టిన శుద్ధ జల ప్లాంటును ప్రారంభించడానికి విచ్చేస్తున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పూల మాలలతో పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శుద్ధ జల ప్లాంటును ప్రారంభించారు. గర్భవతులకు సిడిపిఓ రెడ్డి రమణమ్మ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గంలో మహిళలకు పెద్ద పీట వేశారన్నారు. ఎన్నికల మేనిఫెస్టో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నిర్వహించడానికి అంకుటిత భావంతో ఉన్నా రన్నారు. ఎమ్మెల్యే బాలయ్య నియోజకవర్గాన్ని అంచలంచలుగా అభివృద్ధి చేస్తా రన్నారు. కార్యక్రమంలో శంకర్ రెడ్డి, సతీష్, జనార్దన్ రెడ్డి, జడ్పిటిసి అనూష, ఆంజనేయులు, బేకరీ గంగాధర్ పాల్గొన్నారు

స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను పకడ్బందీగా చేపట్టాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి : 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో వేడుకల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15న పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించే వేడుకలు ప్రజలు గుర్తించుకునే విధంగా చేపట్టాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను అంకితం చేసిన మహానుభావుల స్ఫూర్తితో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనే మంత్రివర్యులతో పాటు ప్రజా ప్రతినిధులు అధికారులు విద్యార్థులకు మీడియా వారికి పాల్గొనే ప్రజలందరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో కలసి పోలీస్ పరేడ్‌ను పరిశీలించారు.

పుట్టపర్తి మున్సిపాలిటీలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

- కీలక రికార్డులు స్వాధీనం

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మున్సిపాలిటీలో గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయి. పనులు చేయకుండానే బిల్లులు స్వాహా చేయడం, చెత్తబుట్టలు పంపిణీ చేయకుండానే బిల్లులు స్వాహా చేశారని. చెత్త వాహనాల నిలచిపోయినప్పటికీ డీజిల్ బిల్లులు చేసి పెద్ద ఎత్తున నిధులు కొల్లగొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. మున్సిపాలిటీలో జరిగిన అక్రమాలపై సాక్షాదారులతో కూడిన ఫిర్యాదు విజిలెన్స్ అధికారులకు కౌన్సిల్ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అయితే వైఎస్సార్సీపి అధికారంలో ఉండడంతో అవినీతి అక్రమాల సంబంధించిన ఫైలెను తొక్క పెట్టారు. తిరిగి కొంతమంది కౌన్సిల్ సభ్యులు మున్సిపాలిటీలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ ఎంక్వయిరీ చేయాలని పట్టుబట్టడంతో అధికారులు తనిఖీలు నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు కలసి పెద్ద ఎత్తున నిధులు కొల్లగొట్టారు. 5 కోట్ల రూపాయలకుపైగా మున్సిపల్ నిధులు దుర్వినియోగమైనట్లు తెలుస్తోంది. విజిలెన్స్ అధికారుల తనిఖీలతో వారు బెంబేలెక్కుతున్నారు. విజిలెన్స్ అధికారులు రికార్డులను పరిశీలించి కీలక రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.

చేనేత కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణం రాంనగర్ కు చెందిన చేనేత కుటుంబానికి చెందిన బాలం సాలమ్మ మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేనందువల వారికి రంగరాజు శిల్క్ హౌస్ యజమాని బండారు నాగరాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు జింక చంద్రశేఖర్, సాకే. ఓబిలేసు ద్వారా రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. బిజెపి నాయకులు, చింతా మంజునాథ,గరుగు. మల్లికార్జున, నాగరాజు, గోవిందా చారి, దాము, ముత్యాల గౌడ్, నబి రసూల్ పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ కుమార్తె యాదవ్ పుట్టినరోజు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం శాసనసభ్యులు,రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ కుమార్తె వై.సంస్కృతి యాదవ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం గొట్లూరు అనాధ ఆశ్రమంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. బీజేపీ కార్యాలయం మంత్రి పిఏ హరీష్ ఆధ్వర్యంలో సంస్కృతికి శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్‌కట్ చేసి పండ్లు, దుప్పట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో గొట్లూరు అనిల్,వెంకటేష్, నర్సింహులు,28 వార్డు అన్వర్ బిళ్లే శ్రీనివాసులు,సాకే ఓబిలేసు,బీజేపీ నాయకులు జింకా చంద్ర శేఖర్, డోల రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - అగళి : మండల కేంద్రంలో ఫోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ పై మీకు తెలుసా " ప్రచార కార్యక్రమ అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెచ్ఐవి లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి వివరారు. న్యాకో నేతృత్వంలో " సోమవారం గుప్త డిగ్రీ కాలేజీ నుండి అగలి బస్ స్టాండ్ సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ గుప్త, కాలేజ్ ప్రిన్సిపాల్ రఘురాం జండా ఊపి ర్యాలి ప్రారంభించారు. హెచ్ ఐవి తో జీవిస్తున్న వారి సంఖ్యలో భారతదేశం రెండోది. అనుమానం ఉన్నవారంతా సిగ్గు పడకుండా తప్పనిసరిగా రక్త పరీక్ష చేయించుకుని, ఒక వేళ హెచ్ఐవి పాజిటివ్ అని బయటపడితే ఎఆర్‌టి సెంటర్లలో పేర్లను నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా మందులు తీసుకుని ఈ వైరస్ నుండి పూర్తిగా కోలుకుని ప్రాణాల మీదకు రాకుండా కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఐసీటీసీ , కౌన్సిలర్స్ అంజినప్ప, భూషణ్ నాయక్, ఫోర్డ్ ప్రాజెక్టు డైరెక్టర్ కె. బదరిష్, ప్రాజెక్టు మేనేజర్ కె.అశ్వత నారాయణ, పాల్గొన్నారు.

ఇసుక, మట్టి తరలిస్తే వాహనాలు సీజ్

విశాలాంధ్ర-లేపాక్షి: ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక, మట్టి తరలిస్తూ అక్రమ దందాలకు పాల్పడితే వాహనాలను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని లేపాక్షి తాహసిల్దార్ సౌజన్య లక్ష్మి హెచ్చరించారు. సోమవారం మధ్యాహ్నం తాహసిల్దార్ కార్యాలయంలో జెసిబి లు ట్రాక్టర్ల యాజమాన్యాలతో ఆమె సమావేశం నిర్వహించారు. ప్రైవేట్ లేఔట్లు ఫామ్ హౌస్ కమర్షియల్ ల్యాండ్లు ప్రైవేటు స్థలాలకు అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే కఠిన చర్యలతో పాటు జెసిబి కి లక్ష రూపాయలు ట్రాక్టర్ కి 25 వేలు జరిమానా వేయడమే కాకుండా సీజ్ చేయడం జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా ఎలాంటి ఇసుకరిచ్చులు లేనందున ప్రభుత్వం ఎక్కడ ఇసుకరించులు ఏర్పాటు చేసిందో అక్కడి నుండి తెచ్చుకోవాలన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ భూములు నీటి కుంటలు చెరువులు వాగులు వంకలు దేవాదాయ భూములు లో నుండి మట్టిని ఇసుకని తరలించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు. అవసరమైతే రైతులు తమ పొలాలకు మట్టిని తరలించుకోవాలంటే సంబంధిత అధికారుల నుండి అనుమతులు తీసుకోవాలని సూచించారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 13, ఆగస్టు 2024

ఆలయ పర్యాటక వలయం ఏర్పాటుకు సీఎం సుముఖం

- చరిత్రకారుడు మైనాస్వామి...

విశాలాంధ్ర-గోరంట్ల: ఆలయ పర్యాటక వలయం అభివృద్ధి గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ప్రాథమిక నివేదికను అమరావతిలో ఇటీవల సమర్పించినట్టు పర్యాటక రంగ నిపుణుడు మరియు చరిత్రకారుడు మైనాస్వామి చెప్పారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మాధవరాయల గుడిలో సోమవారం నాడు విలేఖరులతో మాట్లాడుతూ సుమారు 459 కి.మీ. పొడవైన ప్రతిపాదిత వలయంలో జరుగబోవు పర్యాటక అభివృద్ధిని ముఖ్యమంత్రికి వివరించానన్నారు. వలయం ఏర్పాటు పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందంచడంతో, తాను పూర్తిస్థాయి నివేదికను త్వరలో రూపొందించి, ముఖ్యమంత్రికి అందిస్తానని పర్యాటక నిపుణుడు అన్నారు. జిల్లాలోని హేమావతితో మొదలయ్యే పర్యాటక వలయం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తితో ముగుస్తుందన్నారు, ఈ వలయంలో హేమావతి, పెనుకొండ, లేపాక్షి, గోరంట్ల, మేరెడ్డిపల్లి, మల్లెల,కదిరి, సోమపాళ్యం, వాయల్పాడు, శ్రీనివాస మంగాపురం, చంద్రగిరి, తిరుపతి, గుడిమల్లం మరియు శ్రీకాళహస్తిల లోని ప్రసిద్ధ ఆలయాలు, కోటలు-రాజభవనాలు,చారిత్రక ప్రదేశాలున్నాయని చరిత్రకారుడు తెలిపారు, హేమావతి-శ్రీకాళహస్తి బృహత్ పర్యాటక వలయంలో తీగ రవాణా మార్గాలు(రోప్ వే),సౌండ్ అండ్ లైట్ షో, లేజర్ షో, పురావస్తు ప్రదర్శన శాలలు,పర్యాటక లఘు చిత్రాల ప్రదర్శన కేంద్రాలు,పిల్లల పార్కు ఏర్పాటు,వసతి-మౌలిక సదుపాయాల కల్పన, రహదార్లు-రవాణా సౌకర్యాల మెరుగు వంటి అభివృద్ధి కార్యక్రమాలు ఉంటాయన్నారు,

మాదకద్రవ్య రహిత ప్రాంగణం కోసం సియూఏపి పిలుపు

విశాలాంధ్ర, అనంతపురం: ఉపకులపతి ఆచార్య ఎస్.ఎ. కోరి నేతృత్వంలో కొత్తగా ప్రారంభించబడిన ఆంధ్ర ప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (సియూఏపి) క్యాంపస్ బలమైన మాదక ద్రవ్య వ్యతిరేక సందేశాన్ని ప్రతిధ్వనించింది. ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో 2024 ఆగస్టు 12న నషా ముక్త్ అభియాన్ పథకం కింద వర్శిటీ విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు అంతా సామూహిక ప్రతిజ్ఞ చేశారు. డీన్ ఆచార్య షీలారెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత క్యాంపస్ వాతావరణం నెలకొల్పాలని, విద్యార్థులలో బలమైన విలువలను పెంపొందించుకోవాలని నొక్కి చెప్పారు. డ్రగ్స్ దుర్వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై పడే వినాశకరమైన ప్రభావాన్ని గురించి ఆచార్య జి.రామ్ రెడ్డి వివరించగా, డాక్టర్ చెల్లి కావ్య డ్రగ్స్ రకాలు, వాటి దుర్వినియోగం, మనస్సు, శరీరంపై వాటి హానికరమైన ప్రభావాలను విశదీకరించారు. ఎన్ ఎస్ఎస్ వాలంటీర్లు చక్కటి ప్రసంగాలను చేశారు. సుమారు 250 మందికి పైగా పాల్గొన్నారు.

అనంతపురం అర్బన్ తాసిల్దార్ నిర్వాకం

గ్రామ రెవిన్యూ సహాయకుడితో కారు శుభ్రం

విశాలాంధ్ర, అనంతపురం అర్బన్:

వీఆర్ఏ గ్రామ రెవెన్యూ సహాయకుడు పేరుకే రెవిన్యూ ఉద్యోగి కానీ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి అన్ని శాఖల్లో కార్యకలాపాలను భాగస్వామ్యం ఉంటుంది. వీఆర్ఏలు అంటే గ్రామస్థాయిలో ప్రభుత్వ ప్రతినిధి లాంటి వారని అభిప్రాయం ఉందంటే... వారిది ఎంతటి కీలకపాత్ర అర్థమవుతుంది.. వీఆర్ఏలు గ్రామపంచాయతీ సమావేశాల ఏర్పాటు చేసేది గ్రామంలోకి ఏ శాఖ చెందిన అధికార వచ్చిన దగ్గరుండి గ్రామానికి సంబంధించిన సమాచారం అందించేది ఆరోగ్య శిబిరాల ఏర్పాటు నుంచి ఏ చెరువు కట్ట తెగిన వాగులు వంకలు పొంగిన సంబంధిత శాఖ అధికారులకు ప్రాథమిక సమాచారం ఇస్తుంటారు... ఇక్కడితో ఆగక గ్రామాల్లో హత్యలు జరిగినప్పుడు గుర్తు తెలియని మృతదేహాలు కనిపించినప్పుడు దోపిడీలు ఆత్మహత్యలు ఘటన జరిగినప్పుడు విఆర్ఏ పోలీసులకు ప్రాథమిక సమాచారం తీసుకుని సాక్షులుగా వ్యవహరిస్తుంటారు.. వీఆర్ఏ గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థకు ఏకైక దిక్కు అయితే అనంతపురంలో అర్బన్ రెవిన్యూ కార్యాలయంలో మాత్రం కొడిమి వీఆర్ఏ తాసిల్దార్ కారు శుభ్రం చేయడానికి ఉపయోగిస్తున్నారని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయం మీకోసం కార్యక్రమంలో భాగంగా ప్రజలతో సందడి సందడిగా ఉన్న కార్యాలయం ఆవరణంలో కొడిమి వీఆర్ఏ రామలింగ తాసిల్దార్ హరికుమార్ కారును నీటితో శుభ్రం చేస్తున్న చిత్రం విశాలాంధ్ర ప్రతినిధికి దొరికింది. ఈ దృశ్యాన్ని చూసిన ప్రజలు ప్రభుత్వ వేతనం తీసుకుంటూ సొంత పనులకు ప్రభుత్వ ఉద్యోగులను ఎలా ఉపయోగిస్తారు అంటూ బాహాటంగానే విమర్శలు గుప్పించారు.

సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేటప్పుడు విజ్ఞతతో వ్యవహరించండి

కులాలు, మతాల మధ్య విద్వేషాలు సృష్టించే పోస్టులు పెట్టకండి : ఎస్పీకె.వి. మురళీకృష్ణ ..

విశాలాంధ్ర అనంతపురం : ఫేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్స్టాగ్రాం, యూట్యూబ్, టెలిగ్రాం, తదితర సోషియల్ మీడియాలో పోస్టులు పెట్టేటప్పుడు విజ్ఞతతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు. అనాలోచితంగా పోస్టులు పెట్టడం వల్ల జరిగే కీడును గుర్తించాలన్నారు. కులాలు, మతాల మధ్య విద్వేషాలు సృష్టించే పోస్టులు ఎట్టిపరిస్థితుల్లో పెట్టవద్దని సూచించారు. వ్యక్తిగత ప్రతిష్ఠ దెబ్బతీసే విధంగానూ పార్టీల మధ్య చిచ్చులు పెట్టేలాంటి పోస్టులకు దూరంగా ఉండాలన్నారు. మహిళలు, చిన్నారుల పట్ల అసభ్యకర, అభ్యంతరకర పోస్టులు పెడితే సహించబోమన్నారు. సోషల్ మీడియా అకౌంట్స్, పోస్టులను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామన్నారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సాంకేతిక పరిజ్ఞానంలో సుశిక్షితులైన సి.ఐ మరియు సిబ్బందిచే 24%ఇ%7 పర్యవేక్షణ చేపట్టామన్నారు. సోషల్ మీడియా ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో వాస్తవాలను వక్రీకరిస్తూ ఎవరికి తోచిన విధంగా వారు పోస్టులు పెట్టి మతాలు, కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ... వ్యక్తిగత ప్రతిష్టకు దెబ్బ తీసే విధంగా పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై జిల్లా పోలీసుశాఖ ప్రత్యేకంగా నిఘా పెట్టిందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను ప్రత్యేక సైబర్ బృందం నిరంతరం పర్యవేక్షిస్తుంటారన్నారు. ఈ బృందం అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకొని 24%ఇ%7 పర్యవేక్షణలో ఉంటుందన్నారు. విద్వేషాలను రెచ్చగొట్టే ఉద్దేశ్యంతో పోస్టులు పెట్టిన వ్యక్తుల వివరాలను రాబట్టడం...వారికి నోటీసులు జారీ చేసి, వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు ఉపక్రమిస్తుందన్నారు. తాము పోస్టు పెట్టేటపుడు ఇతరుల మతాలు, కులాలు, మనోభావాలకు, వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించకుండా ఉండాలన్నారు. పోస్టుల్లో వాస్తవాలను వక్రీకరించడం, వాస్తవాలు తెలుసుకోకుండా పోస్టులు చేయడం వలన ఇతరుల మనోభావాలు దెబ్బ తింటాయన్న వాస్తవాన్ని ప్రతీ ఒక్కరూ గమనించాలన్నారు. సోషల్ మీడియాను పాజిటివ్ విషయాలను విస్తృతం చేసేందుకు, దూర ప్రాంతాల్లో ఉన్న మిత్రులు, బంధువులను దగ్గరి చేర్చే విధంగా వినియోగించుకోవాలని కోరారు.

చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తే ఎవర్నీ ఉపేక్షింబోం

విశాలాంధ్ర అనంతపురం : ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి స్థలాలు కబ్జాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కె.వి.మురళీకృష్ణ స్పష్టం చేశారు. ఈరోజు జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సెల్ సిస్టం) కార్యక్రమంలో ప్రజల నుండీ 115 ఫిర్యాదులు అందాయన్నారు. వీటిల్లో... కొంతమంది విలువైన స్థలాలను ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి భూములు కబ్జా చేయడంపై మరియు సైబర్ నేరాల బారినపడటంపై ఫిర్యాదులు స్వీకరించామన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదులతో కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టామని ఎస్పీ పేర్కొన్నారు. చట్టవ్యతిరేకంగా వ్యవహరించి సమస్యలు సృష్టించాలనుకుంటే ఎవర్నీ ఉపేక్షించమన్నారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని... ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ కె.వి.మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు.

అపరిచితుల నుండీ వచ్చే వీడియో కాల్స్ ను ఎట్టి పరిస్థితుల్లోను లిఫ్ట్ చేయరాదు. ఒకవేళ లిఫ్ట్ చేస్తే అవతలి వ్యక్తులు నగ్నంగా ఉండి మీకు చేసిన వీడియోకాల్ ను రికార్డ్ చేసి పోలీస్ కేసులో ఇరికిస్తామని బెదిరించడమే కాకుండా వేదింపులకు గురి చేసి మీ నుండీ డబ్బు దోచేస్తారన్నారు. ఫలానా బ్యాంకు వారమని మొబైల్ ఫోన్లకు ఫోన్ చేసి...ఓ.టి.పి నంబర్ చెప్పమని అడుగుతారు, మీరు ఓటిపి చెప్పగానే మీ ఖాతాను ఖాళీ చేస్తారన్నారు.

ఉరవకొండ తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన ఐఎస్ఓ బృందం

విశాలాంధ్ర, ఉరవకొండ: ఉరవకొండ తాసిల్దార్ కార్యాలయాన్ని సోమవారం ఐఎస్ఓ ప్రతినిధుల బృందం పరిశీలించారు. ఐఎస్ఓ(ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డ్ జేషన్) గుర్తింపు కోసం ప్రతినిధుల బృందం కార్యాలయంలో అన్ని అంశాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా రెవిన్యూ కార్యాలయంలో పనులు జరుగుతున్న తీరు అందులో పారదర్శకత ఉందా లేదా ఉద్యోగులు సమయపాలన పాటిస్తున్నారా ప్రజల అవసరాలపై వెంటనే స్పందిస్తూ నిర్దేశించిన సమయంలో పనులు పూర్తి చేస్తున్నారా తదితర అన్ని అంశాలను కూడా ప్రతినిధుల బృందం పరిశీలించారు. ఐఎస్ఓ ప్రతినిధులు సింగప్ప, ప్రసాద్‌లు మాట్లాడుతూ ఐఎస్ఓ సర్టిఫికెట్ పొందడానికి 29 పైగా ప్రమాణాలను పాటించాల్సి ఉంటుందన్నారు. ఈ ప్రమాణాలకు అనుగుణంగా ఉరవకొండ తాసిల్దార్ కార్యాలయంలో సంతృప్తికరంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే గుంతకల్లు ఆర్డీవో కార్యాలయానికి ఐఎస్ఓ సర్టిఫికెట్ రావడం జరిగింది. రాష్ట్రంలోనే మొట్టమొదటిగా ఉరవకొండ తాసిల్దార్ కార్యాలయానికి ఐఎస్ఓ సర్టిఫికెట్ను సాధించడానికి అధికారులు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ తాసిల్దార్ మహబూబ్ బాషా, డిప్యూటీ తాసిల్దార్ హరిప్రసాద్, నరేష్, వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

.. పరిశీలిస్తున్న ఐఎస్ఓ బృందం

పేదలు గుడిసెలు వేసి నివసిస్తున్న స్థలంలో వ్యర్థపదార్థాలు వేయరాదు

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 700 లో గత సంవత్సర కాలంగా పేద ప్రజలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్న స్థలంలో పంచాయతీ వారు వ్యర్థపదార్థాలను వేస్తూ ఇబ్బంది గురి చేస్తున్నారని సోమవారం పంచాయతీ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి బాలస్వామి ఆధ్వర్యంలో బాధితులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరము కాలము నుండి నిరుపేదలు వేసుకున్న గుడిసెలను అప్పో సప్పో చేసి సిమెంట్ ఇటుకలతో కట్టుకున్న ఇళ్లను నిర్దాక్షణంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా రాత్రి సమయంలో తొలగించినారు. ఇల్లు లేని నిరుపేదలు హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు స్టేటస్కో ఆర్డరు ఇవ్వడం జరిగింది. రీప్ పిటిషన్ నెంబర్ డబ్ల్యు.పి నెం.15012 2024 నెంబర్ కూడా అయినది. కావున పంచాయత్ అధికారి వారిని చెత్త దిబ్బలు వదలదని వినతి పత్రం అందజేశామని, హైకోర్టు 700 సర్వే నెంబర్ పైకి మూడు ఎకరాల 95 సెంట్లు స్టేటస్కో ఆర్డరు ఇచ్చింది. స్పందించిన అధికారులు పరిశీలించి చెత్త టాక్టర్లు వదలకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇళ్ల స్థలాల భూసాధన కమిటీ మండల అధ్యక్షులు నూర్జహాన్, గుర్రమ్మ రాధమ్మ, అంజనమ్మ, చౌడమ్మ, రాములమ్మ, లక్ష్మీ, పెన్నోబులేసు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులకు మూడ్రోజుల శిక్షణ

విశాలాంధ్ర, శింగనమల : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ సర్పంచులకు. పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజులశిక్షణా కార్యక్రమం ఎంపీడీవో నిర్మల కుమారి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ యోగేశ్వరి హాజరయ్యారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ, పంచాయతీలలో అభివృద్ధి వాటి నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులతో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కార్యక్రమానికి సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తప్పకుండా హాజరు కావాలని ఎంపీడీవో నిర్మలకుమారి తెలిపారు. వైస్ ఎంపీపీ విజయ పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు హాజరయ్యారు

విశాలాంధ్ర,బొమ్మనహాల్.. మండల కేంద్రమైన బొమ్మనహాల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం గ్రామ పంచాయితీ సర్పంచులకు ఎంపీడీవో షకలా బేగం, ఈఓపిఆర్డీ దాస్ లు శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులకు మండలంలోని 19 గ్రామ పంచాయతీల సర్పంచులు హాజరయ్యారు. గ్రామ పంచాయతీల సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు సంబంధించి 2024-25 ఆర్థిక సంవత్సరానికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశాన్ని ఆర్థిక ప్రణాళికలో పొందుపరచాలన్నారు.

శానిటేషన్, ఘనవ్యర్థాల నిర్వహణ, 2024-25 గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక లు తయారీ గురించి శిక్షణ తెలిపారు. ఈఓపిఆర్‌డి దాస్ పంచాయతీ అభివద్ధి ప్రణాళిక పై శిక్షణ ఇచ్చారు. పంచాయతీ అభివృద్ధికి నిధుల వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రధానంగా పారిశుద్ధ, తాగునీటి సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రధాన సమస్యలు గుర్తించాలని ఆయా శాఖల అధికారులకు తెలియజేయాలన్నారు. మంజూరైన నిధులు సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పరమేష్, యోగేశ్వర్ రెడ్డి, శకుంతలమ్మ,,వన్నమ్మ పంచాయతీ కార్యదర్శులు లోకేష్, రవి, శివన్న, కుళాయినాయుడు, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-లేపాక్షి : లేపాక్షిలోని ఉర్దు పాఠశాలలో సోమవారం గ్రామ సర్పంచ్లకు, పంచాయితీ కార్యదర్శిలకు ఏవో సుదేంద్ర శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు. గ్రామ కార్యదర్శి నాగేంద్రకుమార్ మాట్లాడుతు గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా వుంచాలని, ఎక్కడైనా పైపు లీకేజి వుంటే వాటిని మరమ్మతు చేసి కలుషిత నీరు రాకుండా నివారించాలన్నారు.

విశాలాంధ్ర-గుడిబండ : గుడిబండ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామారావు ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు తమ గ్రామ అభివృద్ధిపై, పారిశుధ్యం మరియు స్ట్రీట్ లైట్స్ మొదలగు గ్రామపంచాయతీ అంశాల మీద శిక్షణ ఇచ్చారు. మూడు రోజులపాటు వివిధ అంశాలపై జరిగే శిక్షణ కార్యక్రమాలను సర్పంచులు, కార్యదర్శులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల పరిపాలన అధికారి నారాయణప్ప, ఈఓఆర్డి నాగరాజు నాయక్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం

విశాలాంధ్ర-లేపాక్షి: హిందూపురంలో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నిర్మాణానికి లేపాక్షి మండల కన్వీనర్ జయప్ప 2 లక్షల రూపాయల విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. సోమవారం ఉదయం నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న ఆయన విరాల చెక్కును ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవికి అందజేశారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు దేవాలయ శాశ్వత సభ్యుడిగా సభ్యత్వం అందజేశారు. అనంతరం వసుంధర దేవి జయప్పను ఘనంగా సత్కరించారు.

గ్రామపంచాయతీల అభివృద్ధికి కృషి చేయండి..

విశాలాంధ్ర-అగళి : సర్పంచ్‌లు గ్రామకార్యదర్శులు సమిష్టిగా గ్రామపంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని పరిపాలనాధికారి శ్రీనివాస్ రావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం గ్రామపంచాయతీ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజులు శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఏవో శ్రీనివాసరావు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులకు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు, గ్రామపంచాయతీ విధులు బాధ్యతలు గ్రామపంచాయతీ పరిపాలన అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు రంగనాథ్, అశోక్ సర్పంచ్ లు శివకుమార్, రామక్రిష్టప్ప, నరసింహమూర్తి, లక్ష్మమ్మ, సరస్వతి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

రూ.15 వేలు పెన్షన్ మంజూరు చేయాలి



విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ టిఎస్ చేతన్ అధ్యక్షతన ప్రజా ఫిర్యాదుల వేదిక నిర్వహించారు. సోమవారం ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ కొండయ్య, ఆర్డిఓ భాగ్యరేఖ పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాబా కాలనీకి చెందిన దివ్యాంగురాలు వెంకటలక్ష్మి మాట్లాడుతూ తనకు నలుగురు పిల్లలు ఉన్నారని, వారు తనను పట్టించుకోవడంలేదని, తన భర్త మృతి చెందాడని, తనకు రెండు చేతులు లేవని ఆవేదన వ్యక్తం చేసింది. ఎవరో ఒకరి సహాయం లేనిదే పూట గడవదని తెలిపింది. ప్రస్తుతం తనకు ప్రభుత్వం నుంచి రూ.6 వేల వికలాంగ పింఛన్ వస్తోందని, ప్రస్తుత కాలంలో ఆ పెన్షన్ ఏ మేరకు సరిపోవడం లేదని తెలిపింది. తన మొర ఆలకించి ప్రభుత్వం తనకు రూ.15,000 పెన్షన్ మంజూరు చేయాలని పేర్కొంది. ప్రభుత్వం తన మొర ఆలకించాలని కన్నీటి పర్యమైంది. అందుకనే కదిరి పట్టణం నుంచి జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి వచ్చి తన బాధ అర్జీ రూపంలో కలెక్టర్‌కు విన్నవించామన్నారు.

అరుదైన పశుపతినాథుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు

విశాలాంధ్ర రాయదుర్గం టౌన్ : చదం గ్రామ సమీపంలోని లింగాల బండపై వెలసిన దేశంలోనే అరుదైన ఏకైక చతుర్ముఖ పశుపతి నాథుని ఆలయంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు మూలవిరాట్ విగ్రహానికి నాలుగు దిక్కులు గల నాలుగు నంది విగ్రహాల్లో పడమటి వైపు ఉన్న విగ్రహాన్ని , ధ్వంసం చేశారు. విగ్రహాల శిరస్సులను పగలగొట్టారు. క్షుద్ర పూజలు చేసినట్లుగా అక్కడ ఆనవాళ్లు అక్షింతలు, ఉమ్మెత్త పువ్వు కాయలు, నాలుగు దిక్కుల నంది విగ్రహాలకు నల్ల గుడ్డతో కళ్ళకు గంతలు కట్టడం, చుట్టూ ఉన్న పరిసరాల గుర్తుల మేరకు క్షుద్ర పూజలు జరిగినట్లు స్థానికులు అంటున్నారు. గతంలో సైతం నిధి వేటగాళ్లు మూడుసార్లు నిధి కోసం ఈ ఆలయంలో త్రవ్వకాలు జరిపినట్లు గ్రామస్తులు తెలిపారు. రెండుసార్లు మూలవిరాట్ విగ్రహాన్ని పక్కకు జరిపారన్నారు. మరోసారి ఆలయం వెలుపల గల నంది విగ్రహాన్ని పగలగొట్టారన్నారు. కొండ ప్రాంతమైన ఎగువుగా దేవాలయం ఉండడంతో ఎవరు నివాసం లేకపోవడంతో తరచూ నిధి వేట గాళ్లు ఆలయంపై రాత్రులు దాడి చేసి విధ్వంసం సృష్టిస్తున్నారన్నారు. అరుదైన చతుర్ముఖ పశుపతి మూల విరాట్ ధ్వంసం కావడం విచారకరం పోలీస్ శాఖ వారు వెంటనే దొంగలను పట్టుకొని విచారించి అరెస్ట్ చేయవలసిందిగా గ్రామస్తులు, భక్తాదులు, పలు హిందూ సంఘ నాయకులు అభ్యర్థిస్తున్నారు. దుండగులు మూల విరాట్ విగ్రహం ఉన్న గదికి వేసిన తలుపులను గ్యాస్ కట్టర్ ఉపయోగించి తొలగించినట్లు తెలిసింది. ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీ భూపతి నాథుని కొలుస్తున్న చుట్టుపక్క గ్రామాల ప్రజలే కాకుండా, పట్టణం ప్రజలు ఇతర రాష్ట్రాల ప్రజలు కూడా దీర్ఘాంత పోయారు. ఇకపై పూజలు ఎలా జరపాలంటూ భక్తాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ అర్చకులు జడప్ప, గ్రామస్తులు పట్టణ సిఐ శ్రీనివాసులకు కొంత మేరకు సమాచారం అందించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన నరేష్ కృష్ణ

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవోగా నరేష్ కృష్ణ బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ముందు నందికొట్కూరుకు బదిలీ అయ్యారు. ప్రస్తుతం సొంత మండలానికి తిరిగి వచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ మండలాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

మర్యాదపూర్వకంగా ఎంపీని కలిసిన తహసిల్దార్, సిఐలు

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధిలోని హిందూపురం ఎంపీ వారి స్వగృహం మరువపల్లిలో సోమవారం మర్యాదపూర్వకంగా మండల తాహసీల్దార్ నాగేంద్ర, గోరంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్, హిందూపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జనార్ధన్, పార్లమెంట్ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి తమ వివరాలను తెలిపారు.

(శ్రీ సత్యసాయి జిల్లా)

ఆర్డీజీ 31:

(30)గోరంట్ల ఎంపీడీవోగా రఘునాథ్ గుప్తా బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గా రఘునాథ్ గుప్తా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల సందర్భంగా కర్నూలు జిల్లాకు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో కర్నూలు జిల్లా నుండి ప్రవీణ్ కుమార్ ను గోరంట్ల ఎంపీడీవోగా బదిలీ చేశారు. ఎన్నికల ప్రక్రియ ముగియడంతో తిరిగి ఎంపీడీవోలను ఎన్నికల ముందు పని చేసిన స్థానాలకు బదిలీలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన మళ్ళీ బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు.

బాధ్యతలు చేపట్టిన కొత్తచెరువు ఎంపీడీవో



విశాలాంధ్ర-కొత్తచెరువు : కొత్తచెరువు ఎంపీడీవో బారాన్ సాహెబ్ సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎన్నికల బదిలీలో భాగంగా కర్నూలు జిల్లాకు బదిలీపై వెళ్లారు. మళ్లీ తిరిగి ఇక్కడికే బదిలీ చేయడంతో ఆయన విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. పలువురు నాయకులు, సర్పంచులు, కార్యదర్శులు ఆయనకు అభినందనలు తెలిపారు.

పేదలు గుడిసెలు వేసి నివసిస్తున్న స్థలంలో వ్యర్థపదార్థాలు వేయరాదు

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 700 లో గత సంవత్సర కాలంగా పేద ప్రజలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్న స్థలంలో పంచాయతీ వారు వ్యర్థపదార్థాలను వేస్తూ ఇబ్బంది గురి చేస్తున్నారని సోమవారం పంచాయతీ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి బాలస్వామి ఆధ్వర్యంలో బాధితులతో కలిసి వినతి పత్రం అందజేశారు. గత సంవత్సర కాలం నుండి నిరుపేదలు వేసుకున్న గుడిసెలను అప్పో సప్పో చేసి సిమెంట్ ఇటుకలతో కట్టుకున్న ఇళ్లను నిర్దాక్షణంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా రాత్రి సమయంలో తొలగించినారు. ఇల్లు లేని నిరుపేదలు హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు స్టేటస్కో ఆర్డరు ఇచ్చారు. రీప్ పిటిషన్ నెంబర్ డబ్ల్యు.పి నెం.15012 2024 నెంబర్ కూడా అయినది. కావున పంచాయత్ అధికారి వారిని చెత్త దిబ్బలు వదలదని వినతి పత్రం అందజేశామని, హైకోర్టు 700 సర్వే నెంబర్ పైకి మూడు ఎకరాల 95 సెంట్లు స్టేటస్కో ఆర్డరు ఇచ్చింది. స్పందించిన అధికారులు పరిశీలించి చెత్త టాక్టర్లు వదల కుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఇళ్ల స్థలాల భూసాధన కమిటీ మండల అధ్యక్షులు నూర్జహాన్, గుర్రమ్మ రాధమ్మ, అంజనమ్మ, చౌడమ్మ, రాములమ్మ, లక్ష్మీ, పెన్నోబులేసు పాల్గొన్నారు.